కుల వృత్తులకు తోడ్పాటు

- మోడర్న్ ధోబీఘాట్ ప్రారంభంలో మేయర్ సునీల్‌రావు

ఆధునిక ధోబీ ఘాట్‌ను ప్రారంభించి యంత్రాలను పరిశీలిస్తున్న మేయర్

కార్పొరేషన్, నవంబర్ 3: కులవృత్తిలో సమస్యలు తట్టుకోలేక చాలా మంది వాటికి దూరమవుతున్నారని, ఈ క్రమంలో రజకులకు తోడ్పాటునందించే ఉద్దేశంతో అధునాతన యాంత్రీకృత ధోబీఘాట్ నిర్మాణం చేశామని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు తెలిపారు. బుధవారం 34వ డివిజన్ గోదాంగడ్డలో రూ.2 కోట్లతో నిర్మించిన ఆధునిక ధోబీఘాట్‌ను కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్‌తో కలిసి యంత్రాలు ఆన్ చేసి వినియోగంలోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగరపాలక సంస్థ ద్వారా నిర్మించిన అధునాతన యాంత్రీకృత ధోబీ ఘాట్‌ను సక్రమంగా వినియోగించుకొని కుల వృత్తిని కొనసాగించాలన్నారు. ఇందులో గంటకు 240 దుస్తులు, ఒక్క రోజులో 2500 దుస్తులు వాషింగ్ చేసుకునేలా యంత్రాలు, ఆరబెట్టేందుకు టంబల్ డ్రైయర్ యంత్రాలు, సారీ, బెడ్ షీట్ రోలర్ ఐరన్ టేబుల్స్, వాక్యూమ్ ఐరన్ టేబుల్స్ సౌకర్యం కల్పించామని తెలిపారు. ఇది రాష్ట్రంలోనే పూర్తి స్థాయి సౌకర్యాలు కలిగిన అతిపెద్ద ధోబీ ఘాట్ అని తెలిపారు. నగరంలో లో లెవల్ ప్రాంతంలో మరో మోడ్రన్ ధోబీఘాట్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని జిల్లా యంత్రాంగాన్ని కోరామన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ షకీరా అంజూమ్ బర్కత్ అలీ, రజక సహకార సంఘ అధ్యక్షుడు శ్రీనివాస్, డివిజన్ వాసులు ఉయ్యాల శ్రీనివాస్, ఉపేందర్, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

గ్లోబల్ ఎడ్యుకేషన్ స్కూల్స్ సిస్టం సదస్సుకు ముస్తాక్ అలీ

కమాన్‌చౌరస్తా, నవంబర్ 13 : గ్లోబల్ ఎడ్యుకేషన్ స్కూల్స్ సిస్టం ఆహ్వానం మేరకు దుబాయ్‌లో జరుగుతున్న సదస్సులో లక్ష్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ముస్తాఖ్ అలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో విద్యా వ్యవస్థ నిర్వహణ ఎలా ఉండబోతుంది అన్న అంశంపై మాట్లాడారు. ప్రస్తుతం వైద్య, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో మాత్రమే ఉపయోగించే రోబోటిక్స్ విధానాన్ని రాబోయే రోజుల్లో విద్యావ్యవస్థకు సైతం అనుసంధానించి ఫలితాలు రాబట్టే దిశగా ఈ సదస్సులో చర్చలు జరిగాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రపంచం దృష్టిని ఆకర్షించేది, రాబోయే రోజుల్లో ప్రపంచాన్ని ఏలేది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అని, ఈ కోణంలో చూస్తే రాబోయే దశకంలో విద్యా వ్యవస్థ రూపురేఖలు మారబోతున్నాయని ఆయన పేర్కొన్నారు.

రోబోటిక్స్ గురించి తెలుసుకుంటున్న ముస్తాక్ అలీ

డీఈవోను సస్పెండ్ చేసి విచారణ జరుపాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

కమాన్‌చౌరస్తా, నవంబర్ 13: జిల్లా విద్యాధికారి సీహెచ్ వీఎస్ జనార్దన్ రావు అనుచిత, అనాలోచిత, అప్రజాస్వామిక విధానాల వల్ల, ప్రభుత్వ ఉత్తర్వుల ఉల్లంఘన ద్వారా జిల్లా విద్యారంగం అస్తవ్యస్తం కావడమే కాకుండా వందల మంది ఉపాధ్యాయులు ఎంతో నష్టపోతున్నారని డీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి ఆరోపించారు. డీఈవోను తక్షణమే సస్పెండ్ చేసి, రాష్ట్రస్థాయి అధికారితో విచారణ జరిపించాలని కోరారు. కరీంనగర్ డీఈవో వైఖరికి నిరసనగా డీటీఎఫ్, టీపీటీఎఫ్ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేశారు. ఈ కార్యక్రమానికి డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆవాల నరహరి, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జంకె రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా హాజరైన లింగారెడ్డి మాట్లాడారు. డీఈవోపై విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి ఫిర్యాదు చేస్తామని చెప్పారు. టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మాడుగుల రాములు, డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ, వివిధ విషయాల్లో డీఈవో వ్యవహార తీరును తప్పుబట్టారు. ఇక్కడ నాయకులు పాల్గొన్నారు.

కొత్తబియ్యంతోనే విద్యార్థులకు ఇబ్బందులు: ఆర్సీవో

తిమ్మాపూర్, నవంబర్ 13: కొత్త బియ్యం రావడంతోనే అన్నం ఉడకక విద్యార్థులకు ఇబ్బంది కలిగిందని, సమస్య పరిష్కరిస్తామని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల ఆర్సీవో అంజలి తెలిపారు. విద్యార్థులకు అన్నం అరగక వచ్చిన ఇబ్బందులు గురించి వార్తలు వచ్చిన నేపథ్యంలో బుధవారం ఆమె గురుకులాన్ని సందర్శించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఇటీవల పాఠశాలకు అధికారులు కొత్త బియ్యం పంపిణీ చేయడంతో ఆ బియ్యం ముద్దలుగా అయి తినడానికి ఇబ్బందిగా ఉంటున్నదని చెప్పారు. సమస్య లేకుండా చూస్తామన్నారు.

చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శిగా అశోక్ కుమార్

హుజూరాబాద్ రూరల్, నవంబర్ 13: తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని శాలపల్లి గ్రామానికి చెందిన జడల అశోక్‌కుమార్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే, హుజూరాబాద్ నియోజకవర్గ చేనేత ఐక్య వేదిక ఇన్‌చార్జిగా అదనపు బాధ్యతలు అప్పగించినట్లు అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

భవిష్యత్తు తరాలకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్

- కలెక్టర్ పమేలా సత్పతి

సుడా మాస్టర్ ప్లాన్‌పై సమీక్షిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

కార్పొరేషన్, నవంబర్ 13: రానున్న 2041 సంవత్సరం నాటి జనాభాకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించేలా మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తున్నామని కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. సుడా మాస్టర్ ప్లాన్‌పై బుధవారం సుడా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, నగర కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, సీపీవో కోటేశ్వరరావు, డీటీసీపీవో ఆంజనేయులు హాజరై పలు అంశాలపై చర్చించారు. దీనిలో న్యూ ఢిల్లీకి చెందిన డీడీఎఫ్ కన్సల్టెన్సీ మాస్టర్ ప్లాన్‌పై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పూర్తిస్థాయిలో మాస్టర్‌ప్లాన్‌ను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు. రెసిడెన్షియల్, కమర్షియల్, ఇండస్ట్రియల్ జోన్ల విభజన, నేషనల్ హైవే, జాతీయ రహదారి తదితర అంశాలపై చర్చిస్తామన్నారు. సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, సుడా పరిధిలో కొత్తగా హుజూరాబాద్, చొప్పదండి, జమ్మికుంట మున్సిపాలిటీలు, 147 గ్రామాలు విలీనమయ్యాయన్నారు. దీనిపై త్వరలో పబ్లిక్ రిప్రజెంటిప్స్‌తో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా పంచాయతీరాజ్ అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు, పరిశ్రమల శాఖ అధికారులు, కొత్తపల్లి మున్సిపల్ కమిషనర్ వేణుమాధవ్ పాల్గొన్నారు.

గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

కలెక్టరేట్, నవంబర్ 13: టీజీఎస్‌పీఎస్సీ ఆధ్వర్యంలో ఈనెల 17,18 తేదీల్లో జిల్లాలో జరిగే గ్రూప్-3 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. పరీక్ష నిర్వహణకు విధులు కేటాయించిన అధికారులకు బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, పరీక్షల ఏర్పాట్లకు సంబంధించి ఆయా శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో పాటు పరీక్ష నిర్వహణ ప్రాంతీయ కోఆర్డినేటర్లు సతీశ్‌కుమార్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అలాగే, గ్రూప్-3 పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సీఎస్ శాంతి కుమారి, టీజీఎస్‌పీఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సజావుగా నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లను కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పమేలా సత్పతితో పాటు అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సహకార వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

విద్యానగర్, నవంబర్ 13 : ఈనెల 14 నుంచి 20 వరకు నిర్వహించనున్న 71వ అఖిలభారత సహకార వారోత్సవాల పోస్టర్‌ను కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా సహకార అధికారి రామానుజాచార్యులు కలెక్టర్ చాంబర్‌లో ఆవిష్కరించారు. సహకార శాఖ నిర్దేశించిన ప్రకారం అన్ని సంఘాల్లో వారోత్సవాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో సహకార శాఖ జిల్లా అధ్యక్షులు (టీసీఎన్జీవోల) మహ్మద్ జలాలొద్దీన్ అక్బర్, ఎస్. ప్రీత్‌పాల్ సింగ్, కార్యదర్శి సల్వాజి తిరుమలరావు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చైర్మన్ సీహెచ్ శ్రీనివాస రావు

ప్రదర్శన ఇస్తున్న విద్యార్థినులు

సాధన పాఠశాలలో క్రీడా దినోత్సవం

కొత్తపల్లి, నవంబర్ 13 : జిల్లా కేంద్రంలోని జ్యోతినగర్ సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో పాఠశాల వార్షిక క్రీడా దినోత్సవం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ సీహెచ్ శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై ఉత్సవాలు ప్రారంభించి, మాట్లాడారు. జూనియర్, సబ్ జూనియర్ స్థాయి అథ్లెట్ పోటీలను రెండు రోజుల పాటు నిర్వహిస్తామని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు బాలల దినోత్సవం సందర్భంగా బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు, క్రీడా విన్యాసాలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రిన్సిపాల్ వీ కుమారస్వామి, ప్రైమరీ ప్రిన్సిపాల్ ఆర్ ధనలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయుడు గోలి నరేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాల ఎదుట నిరసన

కమాన్‌చౌరస్తా, నవంబర్ 13 : ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంకమ్మతోట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎదుట బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కాంపెళ్లి అరవింద్, గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ.. మంకమ్మతోట ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం విద్యార్థులతో పనులు చేయిస్తున్నారని ఆరోపించారు. తల్లిదండ్రులు నమ్మకంతో పిల్లలను పాఠశాలకు పంపిస్తే, ఉపాధ్యాయులు మాత్రం వారితో పనులు చేయించడం సరికాదన్నారు. హెచ్ఎంపై చర్యలు తీసుకోకుంటే ఆందోళన చేపడుతామని చెప్పారు. ఇక్కడ నాయకులు బోగేశ్, రత్నం, సురేశ్, సంద్నిత్ కుమార్, సందేశ్ తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట పత్తి మార్కెట్‌కు మూడు రోజులు సెలవు

హుజూరాబాద్, నవంబర్13: జమ్మికుంట పత్తి మార్కెట్‌కు వరుసగా మూడు రోజులు సెలవులు వస్తున్నట్లు ఉన్నత శ్రేణి కార్యదర్శి మల్లేశం ప్రకటనలో తెలిపారు. శుక్రవారం గురునానక్ జయంతి, శనివారం వారాంతపు సెలవు, ఆదివారం సాధారణ సెలవు కారణంగా మూడు రోజుల క్రయ విక్రయాలు జరుగవని పేర్కొన్నారు.

అల్ఫోర్స్ టైనీటాట్స్‌లో ఘనంగా ఖేల్ ఉత్సవ్

క్రీడాజ్యోతిని వెలిగిస్తున్న అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్‌రెడ్డి

కొత్తపల్లి, నవంబర్ 13 : స్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ టైనీటాట్స్‌లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఖేల్ ఉత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వీ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు తప్పనిసరిగా తమకు నచ్చిన క్రీడల్లో శిక్షణ పొంది రాణించాలన్నారు. క్రీడల్లో రాణించేవారు జీవితంలో ఉన్నతంగా స్థిరపడుతారని తెలిపారు. అనంతరం ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, ఖోఖో, వాలీబాల్, త్రోబాల్, కబడ్డీ, టెన్నికాయిట్ పోటీలు నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇక్కడ పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రత్యేక బస్సులకు ఆదరణ

తెలంగాణచౌక్, నవంబర్ 13: తమిళనాడు రాష్ట్రంలోని ప్రముఖ పుణ్య క్షేత్రం అరుణాచలానికి రీజియన్ పరిధిలోని 5 డిపోల నుంచి నడిపించిన ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులకు ప్రయాణికుల నుంచి మంచి ఆదరణ లభించిందని ఆర్ఎం సుచరిత తెలిపారు. గోదావరిఖని, వేములవాడ, హుజూరాబాద్ డిపోల నుంచి అరుణాచలం బయలు దేరిన బస్సులు బుధవారం సాయంత్రం కరీంనగర్ బస్టాండ్‌కు చేరుకోగా, ఆర్ఎంతో పాటు డిప్యూటీ ఆర్ఎం భూపతిరెడ్డి, డీఎంలు మల్లయ్య, విజయమాధురి వాటి వద్ద కువెళ్లి ప్రయాణికులతో ముచ్చటించారు. ప్రయాణ సౌకర్యాలను అడిగి తెసుకున్నారు. ఆర్టీసీని ఆదరించిన భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

చెట్లు నరికిన వారిపై కేసు

వీణవంక, నవంబర్ 13: కోర్కల్ పల్లె ప్రకృతివనంలోని చెట్లను నరికిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు. అదే గ్రామానికి చెందిన గౌడ సంఘం గ్రామాధ్యక్షుడు కృష్ణగౌడ్, ఉపాధ్యక్షుడు పూదరి అనిల్ గౌడ్‌తో పాటు మరికొందరు కలిసి అక్రమంగా ప్రకృతివనంలో ప్రవేశించి, 32 చెట్లను నరికి పర్యావరణానికి, ప్రభుత్వానికి నష్టం కలిగించారని కోర్కల్ గ్రామపంచాయతీ కార్యదర్శి మధూకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎస్‌యూలో అంతర్ కళాశాలల అథ్లెటిక్ పోటీలు

కొత్తపల్లి, నవంబర్ 13 : శాతవాహన యూనివర్సిటీ క్రీడా మైదానంలో బుధవారం అంతర్ కళాశాలల అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఎస్‌యూ వైస్ చాన్స్‌లర్ ఉమేశ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలు ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో ఉన్నత శిఖరాలు అందుకోవాలంటే క్రమశిక్షణతో పోటీల్లో పాల్గొనాలని సూచించారు. ఈ పోటీల్లో 14 డిగ్రీ, పీజీ కళాశాలల నుంచి సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ చాటిన వారిని అంతర్ యూనివర్సిటీ స్థాయిలో జరిగే ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు ఎంపిక చేయనున్నారు. కార్యక్రమంలో నజీముద్దీన్, నాగేశ్వర్‌రావు, శ్రీధర్‌రావు, దినేశ్, పర్వీన్, కడారి రవి, వరుణ్‌కృష్ణ, దేవిక పాల్గొన్నారు.

కృత్రిమ మేధాపై వర్క్‌షాప్

కమాన్‌చౌరస్తా, నవంబర్ 13: శాతవాహన యూనివర్సిటీ, సైన్స్ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో సైన్స్ డే సెలబ్రేషన్స్‌లో భాగంగా 'కృత్రిమ మేధా, అనువర్తనాలు' అంశంపై ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌కు ముఖ్య అతిథిగా యూనివర్సిటీ వీసీ యూ ఉమేశ్ కుమార్ హాజరై మాట్లాడుతూ, కృత్రిమ మేధ శాస్త్ర సాంకేతిక రంగాల్లో చాలా మార్పులను తీసుకురానున్నదని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జయంతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య వక్తగా జేఎన్‌టీయూ హైదరాబాద్ ప్రొఫెసర్ బీ విష్ణువర్ధన్ వ్యవహరించగా, కంప్యూటర్ సైన్స్ విభాగం అధ్యాపకులు డాక్టర్ అర్జున్ గౌడ్, నరసింహాచారి, విజయేశ్వరి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

హుజూరాబాద్, నవంబర్ 13: కరీంనగర్‌లోని స్పోర్ట్స్ స్కూల్‌లో మంగళవారం నిర్వహించిన జోనల్ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో జమ్మికుంట జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ చూపారు. 67 కేజీల కేటగిరీలో ఆకాశ్ (10వ తరగతి), 49 కేజీల కేటగిరీలో సాయి చరణ్ (9వ తరగతి), 40 కేజీల కేటగిరీలో సన (8వ తరగతి) ఉత్తమ ప్రతిభ చూపి, మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణిస్తున్న విద్యార్థులను ఎంఈవో హేమలత, పాఠశాల హెచ్ఎం సదానందం, ఫిజికల్ డైరెక్టర్ ప్రేమలత, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

ఏఎంసీలో మండలవాసులకు చోటు

శంకరపట్నం, నవంబర్ 13: హుజూరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో శంకరపట్నం మండలం నుంచి ఇద్దరికి చోటు లభించింది. వైస్ చైర్మన్‌గా కాచాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాంపెల్లి తిరుపతి, డైరెక్టర్‌గా ప్రముఖ వ్యాపారవేత్త, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధి తనుకు ప్రభాకర్ నియామకమయ్యారు. బుధవారం మండల కేంద్రంలోని సాయి కృష్ణ ఇండస్ట్రీస్‌లో ఏర్పాటు చేసిన అభినందన సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ హాజరై మాట్లాడారు. నాంపెల్లి తిరుపతి, తనుకు ప్రభాకర్‌ను అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బసవయ్య, నాయకులు బండారి తిరుపతి, మొలుగూరి సదానందం, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సత్కారం

హుజూరాబాద్ రూరల్, నవంబర్ 13: వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియామకమైన రాంపూర్ గ్రామానికి చెందిన బండారి సదానందను బుధవారం పద్మశాలీ సంఘం నాయకుల సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చేనేత ఐక్యవేదిక యూత్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కుడికాల భాస్కర్, పద్మశాలీ సంఘం మండలాధ్యక్షుడు సంగెం సత్యనారాయణ, రాష్ట్ర చేనేత ఐక్యవేదిక నాయకులు జడల చిరంజీవి, కుడికాల సాయి, పద్మశాలీ సంఘం పట్టణ కన్వీనర్ ఇప్పలపల్లి చంద్రశేఖర్, నాయకుడు కాయల సాగర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

గంగాధర, నవంబర్ 13 : బీఆర్ఎస్ పార్టీ నాయకుడు రవీంద్రనాథ్ ఠాగూర్ హైదరాబాద్‌లోని ఓ దవాఖానలో మోకాలికి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటికి రాగా, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఆకుల మధుసూదన్, రేండ్ల శ్రీనివాస్ బుధవారం పరామర్శించారు. శస్త్ర చికిత్స చేయించుకోవడానికి గల కారణాలు తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన -తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు /హామీదార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తాకట్టు ఇన్‌పోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది: **25 నవంబర్ 2024**న మ. **12.30** గం. నుండి మ. **3.30** గం. మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.

రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	కోరుట్ల C2387 TG	XXXXXXXXXXX2614	గజ్జి శైలజ	162483	25 అక్టోబర్ 24	32.08	30.67
2	కోరుట్ల C2387 TG	XXXXXXXXXXX4187	తొగెటి రవి	106229	25 అక్టోబర్ 24	21	19.95
3	జగిత్యాల	XXXXXXXXXXX0395	జలిగామ లక్ష్మి	61265	25 అక్టోబర్ 24	12	12
4	కోరుట్ల C2387 TG	XXXXXXXXXXX4752	కడ్డన్ రాహుల్	68599	25 అక్టోబర్ 24	12.8	12.54
5	కోరుట్ల C2387 TG	XXXXXXXXXXX4757	మహ్మద్ అమీర్	290490.9	25 అక్టోబర్ 24	59.35	58.54
6	కోరుట్ల C2387 TG	XXXXXXXXXX4262	మహమ్మద్ మునీరుద్దీన్	118778	25 అక్టోబర్ 24	23.5	22.96
7	కోరుట్ల C2387 TG	XXXXXXXXXX9987	కోడూరి సుదీర్ కుమార్	96043	26 ఆగస్టు 24	19.7	19.3
8	కోరుట్ల C2387 TG	XXXXXXXXXX2875	మహమ్మద్ సల్మాన్	87636	25 అక్టోబర్ 24	19.25	17.74
9	జగిత్యాల	XXXXXXXXXX5398	మహమ్మద్ షహీద్ హుస్సేన్‌ఖాన్	52286	25 అక్టోబర్ 24	10.9	10.6
10	కమాన్ బ్రాంచ్ KAKRN TG	xxxxxxxxxxxx0951	హీన తబసుం	96773	25 అక్టోబర్ 24	25.4	18.9
11	సిరిసిల్ల KRN TG	xxxxxxxxxxxx0786	నక్క నాగరాజు	84103	15 మార్చి 24	13.51	11.76
12	కమాన్ బ్రాంచ్ KAKRN TG	xxxxxxxxxxxx4752	మహమ్మద్ సమీర్ అహ్మద్‌ఖాన్	64073	24 సెప్టెంబర్ 24	14.9	14.7
13	కరీంనగర్	xxxxxxxxxxxx0007	రాకేష్ కుమార్ శర్మ	469817	24 సెప్టెంబర్ 24	102.2	98.2
14	కరీంనగర్	xxxxxxxxxxxx2304	రాకేష్ కుమార్ శర్మ	255186	24 సెప్టెంబర్ 24	68.4	52.4
15	కరీంనగర్	xxxxxxxxxxxx1363	సిపెల్లి రమేష్	171027	25 అక్టోబర్ 24	38.6	36.6
16	సిరిసిల్ల KRN TG	xxxxxxxxxxxx4401	బొలగం రాజేందర్	92576	25 అక్టోబర్ 24	22.6	21.65
17	సిరిసిల్ల KRN TG	xxxxxxxxxxxx1136	బొలగం రాజేందర్	50366	01 అక్టోబర్ 24	12.75	12
18	రామగుండం	xxxxxxxxxxxx4618	గంధం శ్రీనివాస	67514	07 జూన్ 24	9.08	8.98
19	పెద్దపల్లి	xxxxxxxxxxxx6062	సుంకరి రూపావాణి	143432	07 జూన్ 24	23.6	23.12
20	పెద్దపల్లి	xxxxxxxxxxxx9027	గంట రాజు	127067	24 సెప్టెంబర్ 24	23.3	22.36
21	పెద్దపల్లి	xxxxxxxxxxxx7641	సుల్తాన్ రాజేష్ కుమార్	130596	25 అక్టోబర్ 24	29	27.84
22	రామగుండం	xxxxxxxxxxxx5016	మల్లేష్ పల్పుల	45933	24 సెప్టెంబర్24	9.5	9.31
23	రామగుండం	xxxxxxxxxxxx9688	మహమ్మద్ అబ్జుల్ ముఖీద్	71335	25 అక్టోబర్ 24	14.95	14.65

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అధారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో మ. **12.30** గం. నుండి మ.**3.30** గం. మధ్య(సమయం) నిర్వహించబడును. సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.

అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

బాధిత కుటుంబాలను పరామర్శించిన వినోద్‌కుమార్